www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.

nipuna
Every Wednesday Free Supplement
8 మే 2024
పేజీలు 8

**సుబ్రమణ్యం**

భారత సంతతికి చెందిన ప్రముఖ గణిత శాస్త్రవేత్త డాక్టర్ టీఎన్ సుబ్రమణ్యం మార్చి 26న అమెరికాలో మరణించారు. అమెరికా ఆటోమొబైల్ దిగ్గజం జనరల్ మోటార్స్ కోసం ప్రారంభించిన 'రూట్ వన్ కంపెనీ' సృష్టికర్త ఈయనే. 1979లో అమెరికాకు వెళ్లిన ఆయన గణిత శాస్త్రానికి సంబంధించి పలు నమూనాలు, సిద్ధాంతాలను రూపొందించారు. కొన్నేండ్లు ఫిలడెల్ఫియా యూనివర్సిటీలో అధ్యాపకులుగా పని చేశారు.

# 1951 జనాభా లెక్కల ప్రకారం హైదరాబాద్ రాష్ట్ర జనాభా ఎంత?



1. కింది నదుల్లో ఏ రెండు ప్రధాన నదులు తెలంగాణ రాష్ట్రం గుండా ప్రవహిస్తున్నాయి?
   1) గోదావరి, కృష్ణా
   2) భీమా, నర్మద
   3) పాతాళగంగ, తపతి
   4) కృష్ణా, తుంగభద్ర
2. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల మధ్య కృష్ణా నీటి పంపకాలకు సంబంధించి 1969లో భారత ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీకి చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) కేఎల్ రావు 2) ఆర్ఎస్ బచావత్
   3) బీఎస్ కృష్ణ 4) కుమార్ లలిత్
3. 1933 ఫర్మానా ప్రకారం ముల్కీగా గుర్తింపు పొందడానికి కనీస నివాస అర్హత ఎన్ని సంవత్సరాలు?
   1) 12 2) 15 3) 4 4) 6
4. కింది వాటిలో కృష్ణానదితో సంబంధం లేని ప్రాజెక్ట్ ఏది?
   1) నాగార్జున సాగర్ 2) శ్రీశైలం
   3) పులిచింతల 4) ఎల్లంపల్లి
5. 'రాజోలిబండ డైవర్షన్ స్కీమ్' ఏ నదిపై నిర్మించారు?
   1) కృష్ణా 2) మూసీ
   3) మంజీర 4) తుంగభద్ర
6. తెలంగాణలో 1955-56 నుంచి 2015-16 వరకు బావుల ద్వారా చేసే వ్యవసాయ సాగు దాదాపు 16 శాతం నుంచి ఎంత శాతానికి పెరిగింది?
   1) 60 నుంచి 70 శాతం పరిధిలో
   2) 70 నుంచి 80 శాతం పరిధిలో
   3) 50 నుంచి 60 శాతం పరిధిలో
   4) 80 శాతానికి మించి
7. తెలంగాణ ప్రాంతంలో సాగునీటి వనరుల్లో గొట్టపు బావుల వాటా 1956-57లో శూన్యం కాగా 2011-12లో దాని వాటా ఎంత శాతానికి పెరిగింది?
   1) 43 2) 49 3) 33 4) 26
8. 1969 జై తెలంగాణ ఉద్యమ కాలంలో కింది వాటిలో ఏ ప్రభుత్వ ఉత్తర్వు జారీ అయ్యింది?
   1) జీవో నంబర్ 65
   2) జీవో నంబర్ 610
   3) జీవో నంబర్ 565
   4) జీవో నంబర్ 36
9. కింది వాటిలో తెలంగాణలోని ఏ జిల్లా మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డీఐ)లో 2011-12లో చివరి స్థానంలో ఉంది?
   1) మెదక్ 2) మహబూబ్‌నగర్
   3) నిజామాబాద్ 4) నల్లగొండ
10. భూ పంపిణీ, భూ శాసనం అమలును సమీక్షించడానికి 2004లో ఏపీ ప్రభుత్వం ఏ కమిటీని నియమించింది?
   1) సీహెచ్ హనుమంతరావు
   2) జయతీఘోష్ కమిటీ
   3) రోశయ్య కమిటీ
   4) కోనేరు రంగారావు కమిటీ
11. గిరిజనుల భూముల రక్షణ కోసం చేసిన చట్టాన్ని ఏ పేరుతో వ్యవహరిస్తున్నారు?
   1) 1 ఆఫ్ 68 2) 1 ఆఫ్ 70
   3) 1 ఆఫ్ 56 4) 1 ఆఫ్ 64
12. హైదరాబాద్ నగరానికి మంచినీటి సరఫరా కోసం మొదటి ఆధారమైన ఉస్మాన్‌సాగర్‌ను ఏ సంవత్సరంలో నిర్మించారు?
   1) 1937 2) 1924
   3) 1918 4) 1920
13. 1953లో నియమించిన ఎస్ఆర్‌సీ భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు విషయంలో ఇచ్చిన నివేదికను ఏ సంవత్సరంలో సమర్పించింది?
   1) 1954 2) 1958
   3) 1955 4) 1957
14. 1951 జనాభా లెక్కల ప్రకారం హైదరాబాద్ రాష్ట్ర జనాభా ఎంత?
   1) 76,81,357 2) 1,53,38,534
   3) 1,23,38,534 4) 1,63,38,534
15. 'దేబర్ కమిషన్' దేనికి సంబంధించింది?
   1) భూ సంస్కరణలు
   2) మిగులు నిధులు
   3) షెడ్యూల్డ్ తెగల పాలన/సంక్షేమం
   4) అటవీ హక్కులు
16. కౌలు సంస్కరణలపై అధ్యయనం చేయమని నిజాం రాజు ఏర్పాటు చేసిన కమిటీ?
   1) ప్రకాశం కమిటీ 2) భరూచా కమిటీ
   3) భగవతి కమిటీ
   4) జేసీ కుమారప్ప కమిటీ
17. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంతం) జాగీరుల రద్దు క్రమబద్ధీకరణ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
   1) 1458 ఫస్లీ 2) 1158 ఫస్లీ
   3) 1358 ఫస్లీ 4) 1258 ఫస్లీ
18. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కింది వాటిలో ప్రస్తుతం లేనిది ఏమిటి?
   1) కోశ లోటు 2) బడ్జెట్ లోటు
   3) ప్రాథమిక లోటు
   4) రెవెన్యూ లోటు
19. తెలంగాణలో సగటు కమతాల పరిమాణం ఎక్కువగా ఉన్న జిల్లా?
   1) ఆదిలాబాద్ 2) నల్లగొండ
   3) రంగారెడ్డి 4) వరంగల్
20. ఎంఎంటీఎస్‌ను హైదరాబాద్‌లో ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
   1) 2003, ఆగస్టు 7
   2) 2003, ఆగస్టు 8
   3) 2003, ఆగస్టు 9
   4) 2003, ఆగస్టు 10
21. NIMZ తెలంగాణలో ఏ జిల్లాలో ఉంది?
   1) మెదక్ 2) రంగారెడ్డి
   3) హైదరాబాద్ 4) సంగారెడ్డి
22. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రారంభించిన మొదటి థర్మల్ విద్యుత్?
   1) యాదాద్రి థర్మల్ ప్లాంట్
   2) భద్రాద్రి థర్మల్ ప్లాంట్
   3) కాకతీయ థర్మల్ ప్లాంట్
   4) జైపూర్ థర్మల్ ప్లాంట్
23. తెలంగాణ రాష్ట్రం భౌగోళిక విస్తీర్ణంలో రెండో అతిపెద్ద జిల్లా?
   1) భద్రాద్రి కొత్తగూడెం 2) రంగారెడ్డి
   3) నల్లగొండ 4) వరంగల్
24. తెలంగాణలో ఏ జిల్లా వెండి తీగల పరిశ్రమ (సిల్వర్ ఫిలిగ్రీ)కు పేరొందింది?
   1) నిజామాబాద్ 2) ఖమ్మం
   3) వరంగల్ 4) కరీంనగర్
25. 'కీసర గుట్ట దేవాలయం' ఏ దేవుడికి ప్రసిద్ధి చెందింది?
   1) మల్లికార్జున స్వామి
   2) ఉమామహేశ్వర స్వామి
   3) రామలింగేశ్వర స్వామి
   4) సీతారాముడు
26. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ తెలంగాణలోని ఏ జిల్లాలో ఉంది?
   1) మహబూబ్‌నగర్ 2) నాగర్‌కర్నూలు
   3) ఖమ్మం 4) ఆదిలాబాద్
27. తెలంగాణలో అతి తక్కువ నగరీకరణ జిల్లా ఏది?
   1) ఆదిలాబాద్ 2) నల్లగొండ
   3) ములుగు 4) మెదక్
28. తెలంగాణలో 'ఎనుమాముల' దేనికి ప్రసిద్ధి చెందింది?
   1) వస్త్రాలు 2) ధాన్యం మార్కెట్
   3) సిల్క్ 4) పుణ్యక్షేత్రం
29. స్త్రీ నిధి కో ఆపరేటివ్ ఫెడరేషన్ దేని అభివృద్ధిపై ముందుకు వచ్చింది?
   1) పాల ఉత్పత్తి 2) గుడ్ల ఉత్పత్తి
   3) చేపల పెంపకానికి
   4) కూరగాయల పెంపకానికి
30. తెలంగాణలో ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న నేలలు?
   1) ఎర్ర నేలలు 2) నల్లరేగడి నేలలు
   3) ఒండ్రు నేలలు 4) ఇసుక నేలు
31. ఉత్తర తెలంగాణ వ్యవసాయ శీతోష్ణ మండల ప్రధాన కార్యాలయ కేంద్రం?
   1) కరీంనగర్ 2) మంచిర్యాల
   3) వరంగల్ 4) జగిత్యాల
32. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ జనాభా శాతం ఎక్కువగా ఉన్న జిల్లా?
   1) రంగారెడ్డి 2) హైదరాబాద్
   3) మంచిర్యాల 4) మహబూబాబాద్
33. తెలంగాణ గ్రామీణ బ్యాంకు అనేది?
   1) ఒక సహకార బ్యాంకు
   2) ఒక ప్రభుత్వ షెడ్యూల్డ్ బ్యాంకు
   3) ఒక గృహనిర్మాణ బ్యాంకు
   4) ఒక ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు
34. తెలంగాణ పశువైద్య సేవల హెల్ప్‌లైన్ నంబర్ ఎంత?
   1) 1967 2) 1994
   3) 1962 4) 1955
35. లైసెన్స్ సాగుదార్ల చట్టం-2011 ప్రకారం లైసెన్స్‌డ్ సాగుదార్లు అధిక సంఖ్యలో ఉన్న రెండు జిల్లాలు వరుసగా..
   1) ఖమ్మం, నల్లగొండ
   2) రంగారెడ్డి, వరంగల్
   3) రంగారెడ్డి, నల్లగొండ
   4) రంగారెడ్డి, ఖమ్మం
36. తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జనాభా శాతం పరంగా ఎక్కువగా ఉన్న జిల్లా?
   1) మహబూబాబాద్ 2) మంచిర్యాల
   3) రంగారెడ్డి 4) ఖమ్మం
37. ఏరోస్పేస్ పరిశ్రమ గల ప్రదేశం?
   1) తుక్కుగూడ 2) పోలేపల్లి
   3) యర్కపల్లి 4) ఆదిబట్ల
38. తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత భౌగోళిక విస్తీర్ణం ఎంత?
   1) 1,14,840 చ.కి.మీ.
   2) 1,12,777 చ.కి.మీ.
   3) 1,14,040 చ.కి.మీ.
   4) 1,12,077 చ.కి.మీ.
39. హైదరాబాద్ సంస్థానంలో నూతన సంస్కరణల్లో భాగంగా 'జిల్లాబందీ' పద్ధతిని ప్రవేశపెట్టడానికి కారకులెవరు?
   1) మీర్ ఆలం 2) చందూలాల్
   3) ఒకటో సాలార్‌జంగ్
   4) అక్బర్ హైదరీ
40. మద్రాస్ నగరానికి తాగునీరు అందించేందుకు ఉద్దేశించినది?
   1) తెలుగు గంగ ప్రాజెక్ట్
   2) రాజోలిబండ మళ్లింపు పథకం
   3) కల్వకుర్తి ఎత్తిపోతల పథకం
   4) హంద్రీ-నీవా
41. విటి కల్చర్ దేనికి సంబంధించింది?
   1) ద్రాక్ష సారాయి
   2) తేనెపట్టుకు
   3) రబ్బర్ తయారు
   4) చక్కెర గుజ్జు
42. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలోని ఏ జిల్లాలో స్త్రీల అక్షరాస్యత రేటు తక్కువగా ఉంది?
   1) ఆదిలాబాద్
   2) జోగులాంబ గద్వాల...
   3) మహబూబ్‌నగర్ 4) మెదక్
43. 2001-11 దశాబ్దంలో జనాభా పెరుగుదల రేటు అతి తక్కువగా గల జిల్లా?
   1) మహబూబ్‌నగర్ 2) మెదక్
   3) హైదరాబాద్ 4) ఆదిలాబాద్
44. ఏజెన్సీ ప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసం గిరిజన సహకార కార్పొరేషన్ ద్వారా తేనె ప్రాసెసింగ్ సంస్థను ఏర్పాటు చేసిన ప్రాంతం?
   1) కామారెడ్డి 2) నిర్మల్
   3) ఏటూరు నాగారం 4) కొండనాగుల
45. దేశంలో మొదటి మహిళా సహకార డెయిరీగా గుర్తింపు పొందినది ఏది?
   1) ముల్కనూర్ మహిళా సహకార డెయిరీ
   2) నార్ముల్ మహిళా సహకార డెయిరీ
   3) విజయ మహిళా సహకార డెయిరీ
   4) ప్రియ మహిళా సహకార డెయిరీ
46. పొచ్చెర జలపాతం ఏ జిల్లాలో ఉంది?
   1) ఆదిలాబాద్ 2) కరీంనగర్
   3) ఖమ్మం 4) వరంగల్
47. తెలంగాణలో ఆయిల్ పామ్ ఉత్పత్తికి సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి.
   ఎ. ఆయిల్ పామ్ ఏరియాలో తెలంగాణ 6వ స్థానంలో ఉంది
   బి. ప్రస్తుతం రాష్ట్రంలో 2 ప్రాసెసింగ్ యూనిట్లు పని చేస్తున్నాయి
   సి. ఆయిల్ పామ్ ఉత్పత్తి పరంగా భారతదేశంలో తెలంగాణ 2వ స్థానంలో ఉంది
   పై వాటిలో ఏది సరైనది?
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) అన్నీ
48. 2022 నాటికి తెలంగాణ జిల్లాలో అందుబాటులో ఉన్న మొత్తం బీపీఎల్ కార్డుల ప్రకారం కింది జిల్లాలను ఆరోహణ క్రమంలో అమర్చండి?
   ఎ. హైదరాబాద్ బి. రంగారెడ్డి
   సి. మేడ్చల్ మల్కాజిగిరి డి. నల్లగొండ
   1) డి, సి, బి, ఎ 2) ఎ, బి, సి, డి
   3) బి, డి, సి, ఎ 4) ఎ, బి, డి, సి
49. కింది పథకాలను ప్రారంభించిన సంవత్సరాలతో సరిపోల్చండి.
   ఎ. టీఎస్ ఐ పాస్ 1. 2021
   బి. టీఎస్ బి పాస్ 2. 2014
   సి. దళితబంధు 3. 2019
   డి. టీఎస్ గ్లోబల్ లింకర్ 4. 2020
   1) ఎ-4, బి-2, సి-3, డి-1
   2) ఎ-1, బి-3, సి-4, డి-1
   3) ఎ-2, బి-4, సి-1, డి-3
   4) ఎ-2, బి-3, సి-4, డి-1
50. కమిటీలు, నివేదికను సమర్పించిన తేదీలను జతపర్చండి.
   ఎ. వాంఛూ కమిటీ 1.1969, అక్టోబర్
   బి. లలిత్ కమిటీ 2.1953, ఫిబ్రవరి
   సి. భార్గవ్ కమిటీ 3.1948, డిసెంబర్
   డి. ధార్ కమిషన్ 4.1969, మార్చి
   1) ఎ-3, బి-2, సి-1, డి-4
   2) ఎ-2, బి-4, సి-1, డి-3
   3) ఎ-1, బి-3, సి-2, డి-4
   4) ఎ-3, బి-1, సి-4, డి-2
51. ఈ-నామ్ (జాతీయ వ్యవసాయ మార్కెట్)కు సంబంధించి ప్రైమ్ మినిస్టర్స్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపికయిన వ్యవసాయ మార్కెట్ కమిటీ?
   ఎ. నల్లగొండ బి. నిజామాబాద్
   సి. సంగారెడ్డి డి. కే సముద్రం
   1) అన్నీ 2) ఎ, సి
   3) బి, డి 4) సి, డి
52. తెలంగాణలో అత్యంత జలవిద్యుత్ సామర్థ్యం గల ప్రాజెక్ట్?
   1) శ్రీశైలం ఎడమగట్టు
   2) నాగార్జునసాగర్
   3) శ్రీరాం సాగర్ 4) జూరాల ప్రాజెక్ట్
53. కృష్ణా నీటి తగాదాల ట్రిబ్యునల్ (రెండోది) చైర్మన్ ఎవరు?
   1) ఆర్ఎస్ బచావత్
   2) బ్రిజేష్‌కుమార్
   3) జగదీష్ భగవతి
   4) ఎస్‌పీ శ్రీవాత్సవ

**సమాధానాలు**

1-1, 2-2, 3-2, 4-4,
5-4, 6-4, 7-2, 8-4,
9-1, 10-4, 11-2, 12-4,
13-3, 14-4, 15-3, 16-2,
17-3, 18-4, 19-1, 20-3,
21-4, 22-2, 23-1, 24-4,
25-3, 26-2, 27-3, 28-2,
29-1, 30-1, 31-4, 32-3,
33-2, 34-3, 35-2, 36-1,
37-4, 38-4, 39-3, 40-1,
41-1, 42-2, 43-3, 44-1,
45-1, 46-1, 47-4, 48-1,
49-3, 50-2, 51-3, 52-1,
53-2.

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

